RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 145 శుక్రవారం మార్చి 21 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలో

# చల్ల శ్రీ లతరెడ్డి



**-బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి**

మనప్రజాప్రతినిధి//షామీర్ పేట: హైదరాబాద్ షామీర్ పేట నివాసం నందు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలలో పాల్గొని పుష్పగుచ్చం అందజేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి

## కస్తాల కుటుంబానికి ధైర్యం చెప్పిన

# మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి



**-కస్తాల శ్రవణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-కాంగ్రెస్ ప్రభుత్వం శ్రవణ్ కుటుంబం కు అండగా**

**-పిల్లల చదువులు పూర్తి అయ్యేవరకు బాధ్యత మంత్రి ఉత్తమ హామీ**

**-పేద,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న నాయకుడు**



మనప్రజాప్రతినిధి//ప ుజూర్ నగర్ :హుజూర్ నగర్ పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాజీ వార్డు కౌన్సిలర్ కస్తాల శ్రవణ్ కుమార్ సభను హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్రవణ్ కుటుంబం కు అండగా ఉంటుందని పిల్లల చదువులు పూర్తి అయ్యేవరకు బాధ్యత వహిస్తానని పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న నాయకుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

# శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ సత్యం

**-హడావిడి, భయం, ఆందోళన, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాయండి**

**- కృషి, అంకితభావం, పట్టుదల మీ విజయానికి బలమైన బాటలు**

**-ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి %-% విజయమే మీదే!"**

**-విద్యార్థిని విద్యార్థులు అందరూ బాగా చదివి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి**

**-ఈ పరీక్షల మీ బంగారు భవితకు బాటలు వేయాలి**

**-మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలి**



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట టౌన్:మార్చి 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరగబోయే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ శ్రీ వాణి స్కూల్ డైరెక్టర్ సి. హెచ్. సత్యం హృదయపూర్వకంగా ఆల్ ది బెస్ట్ తెలియజేస్తున్నారు.హడావిడి, భయం, ఆందోళన, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాయండి. పరీక్ష సమయం ఉదయం 9:30 నుండి 12:30 వరకు ఉంటుంది. అందువల్ల కనీసం 30 నిమిషాలు ముందే పరీక్ష హాల్లో చేరుకోండి, తద్వారా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్ష రాయగలుగుతారు.మీ కృషి, అంకితభావం, పట్టుదల మీ విజయానికి బలమైన బాటలు వేస్తాయి. సరైన ప్రణాళికతో, ప్రశ్నలను పూర్తిగా చదివి సమాధానాలు రాయడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు.ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి %-% విజయమే మీదే!"మీ విజయం మాకు గర్వకారణం!ఆల్ ది బెస్ట్ సి.హెచ్. సత్యం, శ్రీ వాణి స్కూల్ డైరెక్టర్.

# మందకృష్ణ మాదిగ కు

# పాలాభిషేకం



మనప్రజాప్రతినిధినేరేడుచర్ల:30 సంవత్సరాల ఖుషి ఫలించింది. ఎమ్మార్పీఎస్ చేసిన 30 సంవత్సరాల ఉద్యమ ఫలితం ఫలించందని నేరేడుచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ పెంచికలదిన్నె లో అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో చట్టం బిల్లు చేయటం జరిగింది.గురువారం పెంచికలదిన్నెలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పలు మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు పాలాభిషేకాలు చేశారు మితాయిలు తిని పించుకున్నారు.

అనంతరం స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు.డప్పు వాయిద్యలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు నేరేడుచర్ల మండల అధ్యక్షుడు యడవెల్లి అరుణ్ మాదిగ,ఉమ్మడి నేరేడుచర్ల మండల కళాకారుల అధ్యక్షులు దోరేపల్లి వెంకటేశ్వర్లు మాదిగ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊట్కూరి భార్గవ సైదులు మాదిగ,బి ఎల్ ఓ నాగరాజు ఎడవల్లి రాములు గ్రామ ఎమ్మార్పీఎస్ శాఖ, ఉపాధ్యక్షుడు ఎడవల్లి నాగరాజు కార్యదర్శి ఒగ్గు సైదులు, పత్తేపురం గ్రామ అధ్యక్షుడు ఒగ్గు వీరబాబు సింగిల్ విండో వైస్ చైర్మన్ దుబాయ్ పిచ్చయ్య పసుపులేటి కృష్ణమూర్తి దూరపల్లి రవి పెద్దపంగా సురేష్ బాబు సైదులు చంద్రయ్య లచ్చయ్య పాల్గొన్నారు.

# ఉగాదికి సన్న బియ్యం

# మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

**-ఉగాది పర్వదినాన ప్రతి ఒక్కరికి 6 కేజీల నాణ్యమైన సన్న బియ్యం**
**-స్వతంత్ర భారత దేశ చరిత్రలో 84 శాతం మందికి ఉచితంగా సన్నబియ్యం పంపిణి**
**-ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు అద్భుతమైన పరిపాలన అందిస్తుంది**
**-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం రోజు (మార్చి-30) నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం మఠంపల్లి మండలంలో మట్టపల్లి గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్బంగా ఆలయ ఈఓ, ధర్మకర్తలు సాధార స్వాగతం పలికారు.పూజార్లు వేదమంత్రాలతో ఆశీర్వాచనాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.అనంతరం పాంచాంగ శ్రవణం కొరకు స్థల పరిశీలన,సభా ప్రాంగణ ప్రదేశాన్ని,వాహనాలను నిలుపు స్థలాన్ని ఆధికారులతో కలసి పరిశీలించారు.తదుపరి మట్టపల్లి ఆర్య వైశ్య సత్రం నందు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి నుండి రాష్ట్రంలోని 84 శాతం జనాభాకి 6 కేజీల నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చే పవిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రేడ్డి ని ఆహ్వానించామని తెలిపారు.గతంలో ప్రజలకి ఇచ్చిన దొడ్డు రకం బియ్యం ప్రజలు తినకుండా 5 రూపాయలకే కోళ్లు ఫారం లకి, అమ్మటం జరిగి దుర్వినియోగం అయ్యాయని అందుకే నిరుపేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం ఇచ్చి విప్లవాత్మక మార్పు తీసుకరాబోతున్నమని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఎన్నికైన మొదటి రోజు నుండి ప్రజలకి ఉపయోగపడే విధంగా అద్బుతమైన పరిపాలన అందజేస్తున్నామని తెలిపారు.హుజూర్నగర్ నియోజకవర్గం,కోదాడ నియోజకవర్గం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్టి జోన్ 2 రేంజ్ ఐజీ సత్యనారాయణ,ఎస్పీ నరసింహ,అదనపు కలెక్టర్ పి.రాంబాబు,ఆర్డీఓ శ్రీనివాసులు,ఈఓ నవీన్,ఆలయ ధర్మ కర్తలు చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మచ్చ వేణుగోపాల్ రెడ్డి ప్రెస్ మీట్

మన ప్రజాప్రతినిధి//సిద్దిపేట:పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి హరీష్ రావు పై నమోదు అయిన ఫోన్ టాపింగ్ కేసు ను కోర్టు కొట్టి వేయమని తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని బి ఆర్ ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒక నేర చరిత్ర కలిగిన వ్యక్తి చక్రధర గౌడ్ మాజీ మంత్రి హరీష్ రావు పై మోపిన తప్పుడు కేసును కోర్టు కోట్టి వేయడంతో హరీష్ రావు మచ్చలేని మనిషి అని మరోసారి నిరూపితమైందన్నారు. చక్రధర్ గౌడ్ ను అడ్డం పెట్టుకొని సీఎంఓ ఆఫీస్ ద్వారా కేసు నమోదు చేయించ గలిగారు కానీ హరీష్ రావు నీతి,నిజాయితీ ముందు ఆ కేసు నిలువ లేకపోయిందన్నారు. ఇకనుండి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు పై అసత్య ఆరోపణలు చేయడం, అక్రమ కేసులు నమోదు చేయించడం మానుకోవాలన్నారు. ఈ కేసులో ప్రభుత్వం జీవో తీసి న్యాయవాదులను ఏర్పాటు చేసి ప్రజా ధనం, సమయం వృధా చేశారన్నారు.. తమ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజా పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని హితువు పలికారు. ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు అత్తర్ పటేల్, ఇర్షాద్ హుస్సేన్, మొహిజ్,సయ్యద్, అతిక్, రమేష్, చాంద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

